# పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
మొదటి పేజీ
చదువుతున్నారు

"నానెప్పుడూ మీ కాడికి రానేవిండి నందు సివర్నుండే ఏనకటేశం గోరే అలివోటండి ఈ ఏల అయన్లేరు మీరెంత డబ్బిచ్చుకుంటారో తెల్దు"

మొకమాటంగా అందామె

"డబ్బుదేవుందిలే అలా స్టూలు మీదకూరో" స్టూల్ సూపించాడతను.

'అయ్యబాబో వొద్దండి నిలపడే అంటాను' కంగారైపోయిందామె

"వొద్దేగానీ, కూరో..." కసిరాడతను.

మొకమాటంగా ముడుచుకుని, కాళ్ళు దగ్గరగా పెట్టుకుని కూచుందామె నల్లకలువ మొగ్గలా

"ఎక్కడ కాల్తా?" ఆమె మొహంలోకి సూస్తో అడిగాడు.

కాలు ముందుకి చాపిందామె మోకాళ్ళదాకా దిగింది పైకి పట్టిన పూలవస్త్రం పరెలోంచి

బ్లూ కలర్‌లో వుండి వార్నిష్ వేసినట్టు తళతళ లాడిపోతున్న పాదవాలి కాలూ, మడమట్టి తాకుతోన్న మెరిసే తెల్లటి వెండి కడియమూ

ఎప్పుడు వెయ్యేసి ఆ కాలిపిక్కని నొక్కి వదలాలనిపించే అరాటాన్ని గుండెల్లో నొక్కి పెట్టి,

"ఏ పేరేం చేసింది?" మామూలుగా అడిగాడు ఆమె కాలి మీద కాలిన వోటు గాయం మెల్లగా తన బలమైన తెల్లటి, పొడవాటి వేళ్ళతో నొక్కుతూ

'ఏంకండి' కొంత సిగ్గులో చెప్పిందామె అంత శుభ్రమైన వేళ్ళలో, ఆ మురికిని, గాయాన్ని తుడిచి, మందువూస్తోన్న అతన్ని

మాస్తోంటే, ఆమెకి ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ లోస్తోంది

"ఎక్కడుంటావేంటి నువ్వ?" ఆమె ఆశ్చర్యాన్ని గమనించనట్టే అడిగాడు

"ఆడ... గుడిసెల్లోనండి..గ పందులు పెంచుతాం."

కళ్ళెత్తి అతడి మొహంలోకి మూసి వెప్పింది. వెంపల చివరకంటా ఎత్తంగా సాగి, సొగదేరిన ఆ నల్లటి కోలకళ్ళ అందానికి ఆశ్చర్యపోతూ

"నిజంగానే వొంపుతుంటేనే వడిందా? మీ ఆయనగాని? గంజిముంత గిరాటేశాడా?"

ఆమె మెల్లోని నల్లపూసల వేసి మాస్తో జోక్ వేసాడతను

"ఆ నచ్చినోడు సెర్తమూరండి" మొహం మాడ్చుకుందామె

"ఏం? ఎందుకూ?" నవ్వుతూ వసవుగా అడిగాడతను

అతడి అందమైన నవ్వుని, పచ్చటి ఆ వొంటి ఛాయని, నొక్కులు నొక్కులుగా నుదిటి మీదికి పడుతున్న ఆ జుత్తుని, అద్దాల్లో మెరిసి, అతడేసుకున్న స్కైబ్లూ కలర్ హాఫ్‌హేండ్స్ షర్టుని, దాని కింద గోధుమరంగు పాంట్‌ని ఆరాధనగా మాస్తో అలానిలబడి కళ్ళలోంచి చూసుకొచ్చి గుండెల్లో దీయుస్తోన్న అయస్కాంతపు మాపుల ఆకర్షణకి కంపరపడుతూనే

"హోమ్మో, ఇంత గొప్పింటి మనిషి ఇంత దగ్గర నుట్టంలా ఇట్టా అడుగుతున్నాడు గదాని సంబరపడిపోతో చెప్తుందా వుండలేక పోయింది ఎంకి

"మమ్మల్నెంచుకోండి నాన్నే దిగ్గేసినాను. అడసలు వొంటి మీద గుడ్డముక్క పడితే సెరాకెత్తిపోయి ఆకాశమంతెత్తు ఎగిరిపడతాడు నాకేమో, గోనెట్టుకున్నోడంటే అసయ్యం — నాను వచో కళాసువాకా నడుకున్నాను గిదాండి మరి"

అలా అంటోన్నప్పుడు ఎంకి గుండెలు గర్వంతో ఉప్పొంగాయి

ఆమె కళ్ళలో స్పష్టంగా కనిపిస్తు

నటులాడుతోన్న ఇష్టాన్ని మాసి, ఫస్టేదు ఆ పోన్ అప్పోయిట్టు అని డిసైడ్ చేసేసుకున్నాడతను.

అవసరం లేకపోయినా, ఆమె ఎగురుతు వక్షం మీద స్టెత్ వుంచి, వేళ్ళతో ఆ ఎత్తుగుండెల గట్టిదనాన్ని ఫీల్ చెయ్యబోయాడు

కొంచెమను పిల్లలా ఎగిరిపడింది ఎంకి.

"ఏమైంది?" కంగారుగా అడిగాడు

"అయ్‌బాబో... సక్కిలిగిలి

చిన్నవాళ్ళు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్‌జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

సుధ

# షేవ్ షేవ్

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్
సెన్సేషన్ కథ
రెండవ పేజీ
చదువుతున్నారు

కాలిబాధ మర్చిపోయింది ఎంకి— "నేనో మాట చెప్పనా?"

అతను బ్యాండేజి కట్టడం ఎప్పటికీ అవ్వడం లేదు—

"పొప్పండి" — కళ్ళు

61 పేజీ చూడండి



పోవాదండి—"

పకపకా స్వేచ్ఛగా నవ్వుతోంది.

నవ్వుటే ఆ తడిపెదిమలు సాగి, విచ్చుకుని, వొంగి, మెరసి, అతని మోహాన్ని అధికం చేస్తోన్నాయ్—

'భలేదానివే' అతను కూడా నవ్వుతో, కాలికి బ్యాండేజి కడుతో—

"నీకెవరి సిన్మాలిష్టమేంటి?" సరదాగా అడిగాడు—

సిన్మా పేరు వినగానే — ఆమె కళ్ళు మెరిసాయే—

"నాను ఓవి శ్రీ శోబన్ బాబంటే పేనం ఇచ్చేత్తానండి — అంతిష్టం"

56 వ పేజీ తరువాయి

రెపరెపలాడించింది — అప్పటికే ఆమెకి తెలిసిపోయింది. అతడికి తనమీద మనసైందని— ఇట్లాంటివి తెలుసుకోడానికి చదువూ, సంస్కారం, విజ్ఞానం, వివేకం ఇట్లాంటివన్నీ అఖ్ఖర్లేదు— ఒక్క వయసు చాలు—

"నువ్ వాణిశ్రీలా వుంటావ్ తెల్సా?" వొంపుతిరిగి, నల్లగా, వొత్తుగా వినన కర్రల్లా వున్న ఆమె కనురెప్పల మీద చూపుడు వేలి కొనతో సుతారంగా రాస్తో గునగునగా అన్నాడతను—

"ఆ అప్రీసియేషన్‌కీ, ఆ చేష్టకీ, ఆ స్పర్శకీ, ఆమె గుండె రెపరెపమంది—

పగటికీ, వెల్తురికీ సరిహద్దుల్లా చిక్కటి చీకటి రెక్కల్లా పరచుకున్న ఆమె కనురెప్పలు అతడు కొనగోట మీటినప్పుడు ఇన్‌విజిబుల్ స్వరమండలవో, సితారో, సింఫోనీవో మీటినవ్పుట్లా— కొన్ని కోట్ల వప్పుడులేని రాగాల సవ్వళ్ళు చేసాయ్—

అతడికీ గంధర్వులో, కిన్నెరులో వాయించే ఓ గొప్ప అపురూపమూ, అద్భుతవూ అయినా తెల్లటి, వెల్తురు పువ్వులా వుండే శంఖంలాంటి వాయిద్యపు తంత్రుల్ని అదృష్టం కొద్దీ ఓ సారి వేల్తో తాకిచూసే అవకాశం లభించినట్టు అనిపించింది.

బలహీనత మీద గురి చూసి విసిర్న బాణమేమో సూటిగా వెళ్ళి తగిలింది — అతను అనుకున్నట్టే — సెక్సీగా కనిపిస్తోన్న ఆమె నడుం వొంపుని అంటీ అంటనట్టు తాకుతూ—

"ఆ సిన్మాలో హీరోయిన్ నడుం అచ్చు ఇలాగే... ఇదేవొంపు..."

ఆమె కళ్ళలోకి చూస్తో అన్నాడు కాంక్షగా—

ఎంకి — కి ఇప్పసారా తాగినట్టూ, అప్పుడే చెట్టుమీంచి దించిన ఫ్రెష్ తాటి కల్లు — ఓ ముంత లాగించినట్టూ గొప్ప కిక్ ఇచ్చింది ఆమాటా — ఆ చేష్టా—

కొమ్మలా కులికి మొగ్గలా మురిసింది— పులకింతతో జమ్మూ ఛడపలో కూచుని నీలాల నింగిసరస్సులో గింగిరాలు కొడ్తోన్న చందమామ తీరైపోయిందామె— స్వప్నంలాంటి నవ్వొకటి మెరిసింది ఆమె పెదవి మీద

ఆ నవ్వునీ, జేగురురంగులో — లోపలి రసం మెరస్తో కన్పిస్తో అప్పుడే పక్వానికొచ్చిన నల్లద్రాక్ష కాయలాంటి ఆమె కింది పెదవిని చూసి, ఆపలేని మోహంతో వెర్రెత్తినట్టయింది

సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు


అతడికి—

"ఎంకీ, నేను శోభన్‌బాబులా గుండనూ?"

కళ్ళలో కోరిక పురివిప్పి ఆడుతోండగా అడిగేసాడు— ఆ మాటకి ఆలోచించుకున్న ఎంకి గుండెలు చిత్రంగా స్పందించాయ్— అంటే — అంటే — తామిద్దరూ జోడీ అన్నమాట పూర్తి మైకం కమ్మినట్టయిందామెకి ఆ ఆలోచనకి

ఆ తర్వాత అతనామెని డార్క్‌రూంలో ఎక్స్‌రే తీసాడు కాలింది కాలైనా, అదెప్పుడో తగ్గిపోయినా ఎంకి మాత్రం రోజూ వచ్చి వొళ్ళంతా పరీక్ష చెయ్యించుకుని పోతోనే వుంది

దీపం చుట్టూ తిరిగే పురుగులా అతడి పంచదార అద్దన పలుకులకీ,



షోకులకీ, గొప్పలకీ, తన సౌందర్యాన్నీ పవిత్రతనీ, వాళ్లుకున్న విలువల్నీ మర్చిపోయి రెక్కలు కాలేదాకే అతడి చుట్టో తిరిగింది.

ఆమెకి మాణింగ్ సిక్‌నెస్ అనితెల్సిన ఓ ఫైన్ మాణింగ్ హీరోగారు ఆమెకి మొహం తప్పించేసి నెత్తిన గుడ్డేసొడు — ఎదురు దెబ్బతిన్న ఎంకి మళ్ళా ఆ ప్రాంతాల కనబళ్ళేదు — అతనామె రంగతే మర్చిపోయాడు పూర్తిగా — అందిన ద్రాక్ష పళ్ళు పుల్లన మరి — కాలం గడిచిపోతూనే వుంది — సాదాగా — సీదాగా

* * *

పాతికేళ్ళ తర్వాత —

ఓ సాయంత్రం —

యాభై ఐదేళ్ళ విశ్వనాథం అడుగుల సవ్వడి వినిపించి తలెత్తి చూస్తాడు.

హఠాత్తుగా — తనని తాను చూసుకున్నట్టనిపించింది — ఎదురుగా పాతికేళ్ళప్రాయంలో అచ్చుతనేలా వుండేవాడో — ముమ్మూర్తులా — అచ్చుగుద్దిన అవే పోలికల్తో — ఓ యువకుడు —

ఆ తేనెరంగుకళ్ళూ, వొక్కుల జుత్తూ, పసుప్పచ్చటి వొంటిరంగూ అదే ముక్కూ, అదే పెదవులూ —

దలించిపోతూ చప్పున వింటున్నాడు విశ్వనాథం తన ప్రతిరూపాన్ని చూసి —

అతనో అడుగు ముందుకేసి, ఓ ఇన్విటేషన్ కార్డ్ టేబిల్ మీద పెట్టి —

"నా పేరు విశ్వనాథం — మీ ఇంటి ఎదురుగా క్లినిక్ ఓపెన్ చేస్తున్నాను — తప్పకుండా రండి" — గాల్లో చెప్పినట్టు అనేసి, ఓ క్షణం కూడా నిలవకుండా గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడతను —

ఆ మర్నాడు —

హఠాత్తుగా అతనింటి ఎదురుగా — పెద్ద పెద్ద అక్షరాల్తో — ఇంటిపేరుతో సహా అతని పేరే రాయబడ్డ బోర్డూ, దాంతో బాటే — సూటిగా ఇంట్లోకి కనబడేలా దండేసిన ఎంకి ఫోటో వెలిసాయ్ — సరిగ్గా ఆ రోజునించీ —

తెలిసిన వాళ్ళూ తెలీని వాళ్ళూ కూడా అతను విశ్వనాథం కొడుకైనట్టే మాట్లాడ్డం, ఇంట్లో వాళ్ళు వెలేసినట్టు చూడ్డం, బంధువులంతా నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించడం —

విశ్వనాథం మింగలేక, కక్కలేక గట్టిగా కొట్టుక చావడం మొదలైంది. —

వచ్చేవారం

మరో సెంటర్ సెన్సేషన్ *

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్ కథ
నాల్గవ పేజీ
చదువుతున్నారు
ఈ పేజీ అయిపోగానే
మాగ్‌జైన్ నుంచి
పేజీలు తొలగించి
మీ సెంటర్ సెన్సేషన్
కలెక్షన్ ఫైలులో
వేసుకోండి.




కన్న బిడ్డలను నిందించరాదు

క్రింది దిగువ సూచించిన పట్టికలో ఒక కారణమై యుండవచ్చుగదా!

- పలుమార్లు చదివినను, చెప్పినను గ్రహించేశక్తి క్షీణించి మంద కొడి తనముగా యున్నారా!
- శ్రద్ధగా చదివి పరీక్షలు వ్రాయుటకు భీతిలేక బెదురుపుట్టుచున్నదా!
- జ్ఞాపక శక్తి క్షీణించి యున్నారా! చదువు అనగానే గగుర్పాటుతో తప్పించుకొంటున్నారా!
- శరీరకముగా గాని మానసికంతో నీరసించి కృశించి యుంటున్నారా!
- మతిమరుపువలన వస్తువులు పెట్టిన చోటును మరచి నానా అవస్థలకు గురియగుచున్నారా!

మనస్సు విరక్తి చెందినవారికి నిరుత్సాహమతులకు గుణపరచునది

'అనాక్' హోమియోపతి మాత్రలు జ్ఞాపకశక్తి పెంపొందించును.

S. SUBRAHMANYAN,
M.A., B.Sc., M.Ed.,
Kottur, Thanjavur Dist
Doughter Miss.
S. JANAKI First Class in B.Sc., Using 'ANAC'

ANAC

1. హరితా హోమియో స్టోర్సు షాప్ నం. 9-68 E, దిల్‌సుఖ్ నగర్, హైద్రాబాద్-506 660
2. సాగర్ హోమియో స్టోర్సు అబిడ్ రోడ్, హైద్రాబాద్. ఫోన్ నం: 45374
3. శిర్డి సాయి ఏజెంసీస్. డోర్. నెం. 26-15-9 ఉడతవారి స్ట్రీట్, గాంధి నగర్, విజయవాడ-520 003
4. సదాశివ మెడికల్ హాల్, హోమియో డీలర్స్. ట్రంక్ రోడ్డు, నెల్లూరు-1
5. స్వామి హోమియో క్లినిక్ & స్టోర్స్. వేంకటేశ్వర టాకీసు ఎదురుగా, గుంతకల్లు-515 801
6. శ్రీనివాసా హోమియో స్టోర్సు. 4/358-B1, నాగరాజపేట, కడప-516 001
7. బాలాజీ మెడికల్ స్టోర్సు. కందుకూరు, ప్రకాశంజిల్లా-523 105
8. స్వాతి ఏజెన్సీస్, హోమియో మెడికల్ షాప్, తుని రోడ్డు, నర్సీపట్నం-531 116, విశాఖజిల్లా
9. శ్రీనివాసా హోమియో స్టోర్స్. ఇన్‌సైడ్ క్రొత్త అజంతా లాడ్జి బిల్డింగ్, పాత బస్‌స్టాండ్ కర్నూలు-518 001 (A.P)
10. నవోదయా ఏజెన్సీస్. కాలేజిరోడ్ సర్కిల్, కదిరి-515 591, అనంతపురంజిల్లా AP.

పిల్లలకు రూ. 10/- (10 వయస్సు లోపల) పెద్దవారికి రూ. 15/-
రిజిష్టర్ ఖర్చు: 1 సీసా రూ. 6-00
రిజిష్టర్ ఖర్చుతోచేర్చి M.O. చేయవలెను.
V.P.P. స్వీకరించబడదు.
నకిలి చూసి మోసపోవద్దు.

HOMEO CLINIC & RESEARCH CENTRE 5, FIRST ST., SEETHA NAGAR, NUNGAMBAKKAM, MADRAS-600 034.
STOCKISTS INVITED FROM UNREPRESENTED DISTRICTS